

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 09 | మార్చి | 2023 | పేజీలు : 7


# ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా పక్షపాతి...

- 40 లక్షల మంది మహిళలకు ఆసరా పెన్షన్లు
- బాలికల చదువులు కోసం గురుకుల పాఠశాలు ,కాలేజీలు
- శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందేర్ రెడ్డి



**నల్లగొండ, మార్చి 8 (మనం ప్రతినిధి) :** 40 లక్షల మంది మహిళలకు ఆసరా పెన్షన్ లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. మహిళల పక్షపాతి అని, వారి అభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. బాలికల చదువు కోసం అనేక పాఠశాలలో, కళాశాలలు ఏర్పాటు 7లో...



# రాకుంటే మీకే... వస్తే మాకే..

డబుల్ బెడ్ రూమ్ పంపిణీ విషయంలో బిఆర్ఎస్ శ్రేణుల మాయజాలం
పేద ఆశావహుల నుండి లక్షలలో వసూల్
జిల్లా అంతటా దళారుల ప్రమేయం
చోద్యం చూస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు
అవగాహన లేక బడుగువర్గాల అవస్థలు
మంత్రివర్యా దృష్టి సారించడం అవశ్యం..

**సూర్యాపేట మార్చి 08 మనం ప్రతినిధిః**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ముఖ్యమంత్రిగా ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రెండు పర్యాయాలు గెలిచి పదవి బాధ్యతలను స్వీకరించారు..... ఆ సందర్భంలోనే రాష్ట్రంలో పేద వర్గాలకు.... రెండు పడకల ఇండ్లను నిర్మించి ఇస్తామని మొదటి సారి ప్రమాణ స్వీకారం చేస్తు..... మళ్లీ తిరిగి రెండోవసారి ముఖ్యమంత్రి కావడం జరిగింది. ఈ సందర్భంలోనే అనేక సార్లు డబుల్ బెడ్ రూమ్ మంజురు విషయంలో త్వరితగతిన పూర్తి చేయాలని సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు పూర్తి అయిన ఇండ్లను పంపిణి చేయాలనే అధికారులకు సంకేతాలు ఇవ్వడం జరిగింది..... ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లాలోని హుజుర్‌నగర్ 150, కోదాడ 894, సూర్యాపేట 726, తుంగతుర్తి 230 నియోజకవర్గాలలో నిర్మాణాలు పూర్తి అయి పంపిణికి సిద్దంగా ఉన్నాయి.... ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సూమారు 20వేల మంది నిరుపేదలు ధరఖాస్తు చేసి అర్హులుగా గుర్తించారు..... ఇక్కడ వరకు భాగానే ఉన్న..... జిల్లాలో కొందరు నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇదే అధునుగా భావించి.... పేద అమాయక ప్రజల నుండి వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం.... జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో పంపిణికి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు, అర్హుల ఎంపిక డ్రా పద్దతిలో చేస్తామని, ఒక పక్క అధికారులు చెబుతుంటే... మరో పక్క ధరఖాస్తు చేసుకున్న పేద బలహీన వర్గాల కుటుంబాల నుండి స్థానిక ప్రజా ప్రతినిధులు తమకే బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే విధంగా తాము చూస్తామని చెప్పి నమ్మబలుకుతూ వారి..... అవసరాలను ఆసరగా చేసుకుని లక్ష నుండి రెండు లక్షల వరకు సొమ్మును వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..... మరికొందరు నాయకులు, ప్రజా ప్రతినిధులు దళారుల అవతారం ఎత్తి డబుల్ బెడ్ రూమ్ రాకపోతే... మీ పైసలు మీకే ఇస్తామని....7లో...

# మహిళా దినోత్సవ వేడుకల్లో....అతివలకు అవస్థలు

### కుర్చీలు లేక కింద కూర్చున్న మహిళలు

- స్పష్టంగా కనిపించిన అధికారుల నిర్లక్ష్యం
- మహిళలకు వడ్డీ లేని రుణాల ప్రొసిడింగ్ అందజేత
- సొంత ఖర్చులతో బోజనాలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే



**మునుగోడు, మార్చి 8 (మనం న్యూస్) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు సముచిత స్థానాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన వడ్డిని రుణాల మంజూరు కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి సమావేశం లో కుర్చీలు సరిపడా లేక అవస్థలతో కూర్చున్న అతివలలు. ఎంతో ఆనందంగా వడ్డీ లేని రుణాల ప్రొసీడింగ్స్ అందుకోవడానికి వచ్చిన మహిళలకు ఆగౌరవం జరిగిందని సభాముఖంగా మహిళలు ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఎమ్మెల్యే అధికారులపై మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు 7లో...

# ఆరోగ్యం పట్ల మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.
- బీబీనగర్ లోని పీహెచ్ సీ లో మహిళా ఆరోగ్య పథకం ప్రారంభం..
- పాల్గొన్న జడ్పీచైర్మన్ సందీప్ రెడ్డి,కలెక్టర్ పమేల సత్పతి..

**బీబీనగర్, మార్చి 8 (మనం న్యూస్) :** మహిళలు అనారోగ్య భారిన పడి ఇబ్బందులు పడకుండా ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళ పథకంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కలెక్టర్ పమేల సత్పతితో కలిసి ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం రోజున ఇలాంటి కార్యక్రమం నిర్వహించుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆనంద జీవితంగా ముందుకు సాగుతుందన్నారు. ఆరోగ్య మహిళ పథకాన్ని ప్ ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, డిహెచ్ఎంఒ మల్లికార్జున్, డిప్యూటీ డిహెచ్ఎంఒ శిల్పిని, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రశాంత్, ఎంపీడీఓ శ్రీవాణి, మండల వైద్యాధికారి యాదగిరి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, కార్యదర్శి చింతల 7లో...

# కేసీఆర్ నాయకత్వంలో మహిళా సాధికారత

## – కేసీఆర్ ప్రతి పథకం వెనుక మానవీయకోణం
## – కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, మార్చి 8 (మనం న్యూస్) :** మహిళా సంక్షేమానికి పాటుపడిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.బుధవారం కోదాడ పట్టణంలోని శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం తరపున నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు వడ్డీ లేని రుణాల కింద 13 కోట్ల 56 లక్షలు రూపాయలు,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 81 మందికి 40 లక్షల రూపాయల చెక్కులను,శ్రీనిధి పథకం ద్వారా 35 కోట్ల 80 లక్షల 49 వేల రూపాయల చెక్కుల పంపిణీ,కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 113 మందికి ఒక కోటి 53 లక్షల 13 వేల138 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది అని ఆయన తెలిపారు. .బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు.అభివృద్ధి లో,సంక్షేమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణలో రాష్టాన్ని వైద్య రంగం లో దేశంలో నే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు అందరం కృషి చేద్దామన్నారు.మహిళలను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారిపైనైన కఠిన చర్యలు తీసుకునేలా సీఎం కేసీఆర్ ప్రత్యేక చట్టాలను తీసుకొచ్చారని అన్నారు. మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని,మీ అందరి దీవెనలు కేసీఆర్ పై బిఆరెస్ పార్టీపై ఉంచాలని ఆయన కోరారు.అనంతరం మహిళ ప్రజాప్రతినిధులను, ఉద్యోగస్తులను,ఉత్తమ మహిళలను, వారందరినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పిటిసిలు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు,ప్రజా ప్రతినిధులు,అన్ని స్థాయిల అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య మహిళా కార్మికుల కాళ్ళు కడిగి సత్కరించిన గూడూరు నారాయణరెడ్డి..

## – గూడూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళ కార్మికులకు చీరెలు, మెమోంటోలు అందజేత..





**బీబీనగర్, మార్చి 8 (మనం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి ప్రత్యేకంగా పారిశుధ్య మహిళ కార్మికుల కాళ్లు కడిగారు. అనునిత్యం తెల్లవారుజామున పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న వంద మంది పారిశుధ్య కార్మికులను మహిళ దినోత్సవం సందర్భంగా వారు చేస్తున్న సేవకు గుర్తింపుగా వారందరికీ గౌరవంగా నారాయణ రెడ్డి సఫాయి మహిళా కార్మికుల కాళ్లు కడిగి వారికి బట్టలు పెట్టి, ప్రశంసా పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. మహిళ పారిశుద్ధ్య కార్మికుల కాళ్లను కడగడం వారికి ఇచ్చిన గౌరవం అంటూ ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మన దేశంలో మహిళలను ఎంతో గౌరవంగా చూస్తామని కానీ రాష్ట్రంలో మహిళలపై అనునిత్యం దాడులు, మానభంగాలు, ర్యాగింగ్ లతో అనేకమంది మహిళలు లైంగిక హింస కు గురై చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ప్రీతి మరణంపై వారి కుటుంబానికి ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేకపోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చట్టం ప్రకారం పంచాయితీ కార్మికులకు కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలని కానీ మన రాష్ట్రంలో మాత్రం కేవలం రూ. 8,500 ఇస్తుందని ఆ వేతనంతో నెల అంతా కుటుంబం గడవడం వారికి కష్టంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క క్రిష్ణ, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వైజయంతి, స్వచ్ సర్వేక్షన్ ఇంఛార్జి నేహా, చందన , శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ , జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు పాధరాజు సునీల్, కుమార్,మున్సిపల్ సఫాయి మహిళా కార్మికులు, ఎఎన్ఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన రాచమల్ల లక్ష్మీపద్మావతి శ్రీనివాసులు..



**బీబీనగర్, మార్చి 8 (మనం న్యూస్) :** మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను మంగళవారం ఆలయ చైర్మన్ రాచమల్ల లక్ష్మీపద్మావతి శ్రీనివాసులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గండు వసంతాబస్వయ్య యాదవ్, ధర్మకర్తలు కసిరెడ్డి వెంకటరెడ్డి, బచ్చు అశోక్ కుమార్ గుప్త, సోము రమేష్ కురుమ, డబ్బికార్ రాజేశ్వర్, యాకరి యాదగిరి, మెరుగు శివకుమార్, గ్రామ పురోహితులు యలమంచి రాజశేఖర్ శర్మ, మాడుగుల శ్రీనివాస్ శర్మ , ఆలయ అర్చకుడు సముద్రాల శ్రీనాథచార్యులు, మాజీ ధర్మకర్త కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, పల్లెగూడెం సర్పంచ్ సప్పిడి భారతమ్మసంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె యాదిరెడ్డి, మద్ది రామాంజనేయులు యాదవ్, చింతల లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యులు మడుపు రాకేష్, తమ్మలి ఇస్తారి, మాజీ ఉపసర్పంచ్ మంద లక్ష్మీనారాయణ, నాయకులు చెరుకు బాలరాజ్ గౌడ్ , నోముల శ్రీనివాస్, జంగ లక్ష్మయ్య, తత్తరి శివరాజు, జంగ మహేష్, తత్తరి శివాజీ , బర్ల ఐలయ్య తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## బెస్ట్ అంగన్‌వాడీ టీచర్‌గా శైలజ



**త్రిపురారం, మార్చి 8 (మనం న్యూస్) :** దామరాచర్ల ప్రాజెక్ట్ నుంచి మన త్రిపురారం మండలం అంగన్వాడీ టీచర్ బెస్ట్ అంగన్వాడీ టీచర్‌గా కంచన పల్లి శైలజ ఎంపిక కావడం జరిగింది.

## కవితకు ఈడి నోటీసులు బీజేపీ కక్ష సాధింపు చర్యలు

### – బీఆర్ఎస్ నేత సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల, మార్చి 8 (మనం న్యూస్):** మాజీ ఎంపి, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత కు ఈడి నోటీలు జారీ చేయడం కక్ష సాధింపు చర్యలు గా భావిస్తున్నామని తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఒక ప్రకటనలో అన్నారు. పార్లమెంట్లో మహిళ రిజర్వేషన్ల బిల్లును పెట్టాలని డిమాండ్ చేస్తూ శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత ఈ నెల పదవ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించ తలపెట్టిన సందర్భంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ఉపయోగించి నోటీసులు ఇవ్వడం కవిత పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామ్నారు. సీఎం కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బిజేపి ప్రభుత్వం దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతుంది.. రానున్న రోజుల్లో ప్రజలే బిజేపి ప్రభుత్వంకు బుద్ధి చెబుతారన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని పెన్షన్లు రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది మహిళ లకు అసరా పెన్షన్లు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్ నేతృత్వంలోనీ తెలంగాణ ప్రభుత్వం ది అన్నారు. కల్వకుంట్ల కవిత కు అందరు అండగా ఉంటారన్నారు.

## టైగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరెల పంపిణీ..



**బీబీనగర్, మార్చి 8 (మనం న్యూస్) :** టైగర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక పాఠశాలల ఆయమ్మలు, గ్రామ పంచాయతీ మహిళా సిబ్బందికి చీరెలను అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. సేవ చేసే అవకాశం అందరికీ రాదని అన్నారు. దాదాపు గత 20 సంవత్సరాల నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం తన అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు సామ ఇంద్రసేనారెడ్డి, మరియు నేదునూరి ముఖేష్, ఉపసర్పంచ్ దస్తగిరి, వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, టంటం రఘు, సామల వేణు, నెల్లుట్ల ప్రశాంతిశ్రీశైలం, మంగ లింగేష్, రొడ్డ యమున, గ్రామపంచాయతీ మహిళ సిబ్బంది, పాఠశాలల ఆయా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డు నమోదు చేసుకోవాలి : పల్లపు బుద్ధుడు



**చిట్యాల, మార్చి 8 (మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలంలో కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకం ఆయుష్మాన్ భారత్ నమోదు కార్యక్రమం గ్రామ గ్రామాన విస్తృతంగా ఏర్పాటు చేస్తున్న భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు . బుదవారం నాడు చిట్యాల మండలం వేంబాయి మరియు ఎలికట్టే గ్రామాలలో బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్క కుటుంబం ఆయుష్మాన్ భారత్ కార్డు ఉచితంగా నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు ద్వారా 1665 రకాల రోగాలకు ఉచితంగా వైద్య సేవలు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో తీసుకోవచ్చు అని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ఐదు లక్షల రూపాయల వరకు వైద్య చికిత్సలు ఉచితంగా పొందవచ్చునని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇట్టి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు సిద్ధగాని అశోక్, గుడిపాటి సందీప్, మత్స్యగిరి, ఈదుల పవన్, పామనగుండ్ల వెంకన్న, గురిజ వెంకన్న, పామన గుండ్ల నరసింహ, ఓర్సు శంకర్, గుణగంటి వెంకన్న, ఉయ్యాల మల్లేష్, గురిజా అశోక్, పాలకూరి వెంకన్న, అంజయ్య, లింగస్వామి, నరసింహ, రవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ బస్టాండ్ యధావిధిగా కొనసాగేలా కృషి చేయాలి........

## – బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి అఖిలపక్షం వినతి



**యాదగిరిగుట్ట, మార్చి 8 (మనం న్యూస్) :** యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ ను యధావిధిగా కొనసాగించడానికి కృషి చేయాలని కోరుతూ అన్ని రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అఖిలపక్షం నాయకులు తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ ఆధారంగా వేలాది మంది కుటుంబాలు ఉపాధిని పొందుతున్నారని బస్టాండ్ ను ఇక్కడి నుంచి తరలించడం వల్ల ఉపాధి పోయి వేలాది కుటుంబాలు బతుకుదెరువు లేక రోడ్లో పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. స్థానిక నిరుద్యోగులకు దేవాలయంలో ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా అక్రమంగా ఇతరులకు కల్పించరని తెలిపారు. భక్తులకు మౌలిక సదుపాయాలు, వసతి సౌకర్యలు లేక ఇబ్బందులు పడుతున్నారని. పాత హై స్కూల్ స్థలంలో వేయి గదులు వసతి సౌకర్యాలు నిర్మాణం చేయవలసిన అవసరం ఉందని కూడా తెలియజేశారు. ముఖ్యంగా రిటైర్డ్ ఈవో గీతారెడ్డిని తొలగించాలని వినతి పత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా సమస్యలను పరిష్కరించాలని కోరారు. బండి సంజయ్ స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పట్టణ బస్టాండ్ యధావిధిగా కొనసాగించడానికి మీ సమస్యలను పరిష్కారం కు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, సీపీఐ జిల్లా కమటీ సభ్యులు బబ్బూరి శ్రీధర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, బిజెపి జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బట్టు సతీష్ రాజ్, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు రంగ రేఖ తదితరులు ఉన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**హాలియా, మార్చి 8 (మనం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ గారికి గౌరవ సన్మానం మున్సిపల్ సిబ్బంది చేత చేయడం జరిగింది.మరియు చైర్పర్సన్ గారి చేతుల మీదుగా గౌరవ మహిళ సభ్యులకు, కోఆప్షన్ సభ్యులకు, మహిళ కార్యాలయ సిబ్బందికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం నందు గౌరవ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు, మున్సిపల్ మేనేజర్ గారు మరియు కార్యాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**హుజూర్‌నగర్,మార్చి8,మనంన్యూస్:** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఒక మహిళ ఆపరేషన్‌కు ఏబీ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా బుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పార సాయి, పినపారాళ్ల వంశీలకు తెలుపగా తక్షణమే స్పందిచి డోనర్, ట్రస్ట్ ఉపాధ్యక్షులు శివశంకర్ హస్పిటల్ వద్దకు వెళ్ళి ఏబీ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున మహిళకి రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు శివశంకర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి





**నాగారం, మార్చి08(మనం న్యూస్):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్ఐ జి. ముత్తయ్య అన్నారు. మండల కేంద్రంలో రూరల్ ఇనిస్టిట్యూబ్ ఆఫ్ సెంటర్ ఫర్ ఎక్స్లన్స్ (రైస్ స్వచ్ఛంద సంస్థ) హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో యునైటెడ్ వే ఆఫ్ వైదరాబాద్ సహకారంతో ఏరాపటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమానికి బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ ముత్తయ్య పాల్గొని మహిళలను శాలువాతో సత్కరించారు. సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎలాంటి ఆపద ఎదురైనా వెంటనే 100నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మొగుళ్ల అమరేందర్, బుడిగె శ్రీను, రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

## – మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి





**హుజూర్‌నగర్,మార్చి8,మనంన్యూస్:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మహిళ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజితల చేతుల మీదుగా కేక్‌కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని కొండిన్య కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన రూ. 60లక్షల 69వేల 60రూపాలయ విలువైన చెక్కులను 60మంది లబ్దిదారులకు, నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు వడ్డీ లేని రుణాల క్రింద రూ. 12కోట్ల 41లక్షలు,శ్రీనిధి పథకం ద్వారా రూ. 36కోట్ల 34లక్షల 65వేలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను రూపొందించి ఆడబిడ్డగా పుట్టిన నాటి నుండి వృద్ధాప్యము వరకు ఆ పథకాల ద్వారా సముచిత స్థానాన్ని, గౌరవాన్ని ఇస్తూ కాపాడుకుంటూ వస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వేళల మహిళ లోకాన్ని వెన్నంటి వారిని అభివృద్దిలో పాలీ భాగస్తులను చేస్తున్నా రన్నారు. అనంతరం మహిళలకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళ ప్రజా ప్రతినిధులను అధికారులను శాలువ షీల్డ్‌తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, మఠంపల్లి, గరిడేపల్లి ఎంపీపీలు పార్వతికొండనాయక్, పెండెం సుజాత శ్రీనివాస్, ఏంపీడీవో శాంతకుమారి, సీడీపీవో విజయకుమారి, పట్టణ బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరాంరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, గుండా ఫణికుమారి,దొంగరి మంగమ్మ, అట్లూరి మంజూల హరిబాబు, మలిదశ ఉద్యమకారులు కవిత, దీప, రహిమ, స్వప్న, నాగమణి, మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు... మహారాణులు

## – ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం





**హుజూర్‌నగర్/గరిడేపల్లి,మార్చి8,మనంన్యూస్:** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వివిఎం పాఠశాలలో జన విజ్ఞాన వేధిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదానాయక్, చత్రునాయక్, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంకతి అప్పయ్య, వివిఎం పాఠశాల హెచ్‌ఎం. వసంత, మన్నెం వెంకట్‌రెడ్డి, జనవిజ్ఞాన వేధిక జిల్లా అధ్యక్షులు రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి శ్రీరామాంజనేయులు, నారాయణరెడ్డి, సైదులు, మక్బుల్ పాషా, జాజ్‌కుమార్, సీఆర్పి బ్రహ్మం,రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎండీఆర్ పాఠశాలలో....**

పట్టణంలోని ఎండీఆర్ ఉన్నత పాఠశాలలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లను, సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీఆర్ పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపల్ భూపాల్‌రెడ్డి, మేరెడ్డి లక్ష్మీ, నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో....**

మండల పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించి మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్త సుగంధి, మాధురి, నరేష్, కిరణ్, ఆదర్శ్, సిబ్బంది, మహిళ రైతులు పాల్గొన్నారు.



# వైఎస్సార్ సువర్ణ పాలన షర్మిలమ్మతోనే సాధ్యం

**నడిగూడెం, మార్చి08(మనం న్యూస్):** వైఎస్సార్ సువర్ణ పాలన షర్మిలమ్మతోనే సాధ్యమని వైఎస్సార్ తెలంగాణ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంఛార్జి పచ్చిపాల వేణుయాదవ్ అన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంఛార్జి పచ్చిపాల వేణుయాదవ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే నడిగూడెం మండలం విస్తృత స్థాయి సమావేశంలో వివిధ పార్టీల నాయకుల చేరికలపై చర్చించడం జరిగిందన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మళ్లి ప్రతి పల్లెకు ప్రతి గడపకు చేరాలంటే వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధినేత్రి వైఎస్సా షర్మిలమ్మతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు. కావున రాష్ట్రంలో బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న షర్మిలమ్మ నాయకత్వంలో పనిచేయడానికి వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరుబోతున్నారని తెలిపారు. ఈసమావేశంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్‌కే రహీం, లక్ష్మి, నర్సింహారెడ్డి, దున్న రవి, శ్రీకాంత్‌రెడ్డి, పవన్, లక్ష్మయ్య, వంశీ, వెంకన్న, వీరబాబు, చారి తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీకి సన్మానం

**తిరుమలగిరి, మార్చి08(మనం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా మండలంలోని తొండ గ్రామంలోని ఎస్‌సి కాలనీలోని పాఠశాలలో ఎంపీపీపీ నెమురు గొమ్ముల స్నేహలత ఇతర మహిళలకు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారత దేశ తొలిమహిళా ఉపాధ్యాయు రాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలవమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం నెమ్మురగొమ్ముల స్నేహలత పాఠశాల ఉపాధ్యాయులు ఎం. అనితాకుమారి, ఎస్‌కె జానిబేగం, మధ్యాహ్న భోజన సిబ్బంది శోభ, సోమలక్ష్మిలకు పాఠశాల తరుపున సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ. శాంతయ్య, పాఠశాల హెచ్‌ఎం కె. అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు జి. మురళి, ఆర్. మల్లిఖార్జున్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణ, హక్కుల విషయంలో దేశానికే తెలంగాణ నమూనఃమంత్రి









**సూర్యాపేట మార్చి 08 మనం ప్రతినిధిః** మహిళా రక్షణ, హక్కుల విషయంలో భారత దేశానికే తెలంగాణ రాష్ట్రం నమూనగా మారిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్రంలో అన్ని రంగాలలో మహిళలకు సిఎం కేసిఆర్ పెద్ద పీట వేస్తున్నారని, మహిళలు అనుకుంటే సాధ్యం కానిదేదిలేదని అయితే వారికి కావాల్సింది ప్రోత్సహం అని పేర్కోన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళల అభ్యున్నతి, సాధికారిత, సంక్షేమం, అభివద్ధే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారని, ఆడబిడ్డలకు అండ గా కేసిఆర్ అన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్‌తో ఆర్థిక భరోసే కాక బాల్య వివాహాలకు చెక్ పెట్టిన ఘనత కేసిఆర్‌కే దగ్గుతుందన్నారు. రాష్ట్రంలో షీ టీమ్స్‌తో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయ, ప్రతి పథకానికి మహిళల పట్ల కేసిఆర్‌కు ఉన్న ఆధరాభిమానాలకు నిదర్శనం అన్నారు. ఇదే కాక ఆడపిల్లలు తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుండి జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివాహం, వికాసం, సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తు ముఖ్యమంత్రి కేసిఆర్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో ఉన్న 14201 మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజి కింద రూ. 750 కోట్ల చెక్‌ను మంత్రి అందజేసి, గత 15 సంవత్సరాలుగా మండలంలోని మహిళా సమభావన సంఘాలకు సంబంధించి ఐకేపి అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కందుకూరి జ్యోతిని సన్మానించారు. అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రారంభించారు. ఆరోగ్య మహిళ పథకం ద్వారా 8 రకాల చికిత్సలు అందుబాటులో ఉంటాయని పేర్కోనారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావు, అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, పిడి కిరణ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, తదితరులు పాల్గోన్నారు.

**తిరుమలగిరిలో**

మహిళా సాధికారిత కొరకు పని చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతి అన్నారు. బుధవారం అంతర్జాతీ మహిళ దినోత్సవం సందర్భంగా మార్కెట్ యార్డులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మార్కెట్ స్వీపర్లు కార్మికులను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, అధికారులు తదితరులు పాల్గోన్నారు. అనంతరం విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిపి మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని, స్నేహలతలు ఉత్తమ ఎఎన్ఎమ్‌లతో పాటు మున్సిపల్ సిబ్బందిని బుధవారం ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, ఎంఈఓ శాంతయ్య, హెచ్ఎం ఆశోక్‌రెడ్డి, ఉపాధ్యయులు తదితరులు పాల్గోన్నారు.

**తుంగతుర్తిః**

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్ కూమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమంలో పాల్గోని ప్రసంగించారు. అన్నిట్లో సమానంగా ఉన్నప్పుడే మహిళలు సాధికారిత సాధించడం జరుగుతుందని, దీంతో మహిళలు ఆర్థిక స్థితిగతులు బాగుపడటంతో పాటు సమాజ ం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మహిళల పట్ల పురుషుల ఆలోచన దోరణీ మారినపుడే స్త్రీలు అందల ఎక్కుతారని స్త్రీలను గౌరవించిన చోటే దేవత లు కొలువై ఉంటారని పేర్కోన్నారు. ఏ దేశ మహిళలకు లేని గౌరవం భారతీయ మహిళలకే ఉన్నదని తల్లిగా, సోదరిగా, భార్యగా, స్నేహితురాలిగా, మహిళలు జీవితంలో గొప్ప పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టి వారు ఆర్థికంగా బలపడేందుకు రూ. 750 కోట్లకు పైగా వడ్డీలేని రుణాలను ప్రభుత్వం విడుదల చేసిందని, దీనిలో భాగంగానే నియోజకవర్గంలోని 6 మండలాలలో రూ. 7,28,30000 వడ్డీలేని రుణాలను అందించడం జరిగిందని తెలిపారు. స్త్రీనిధి ద్వారా రూ.20 వేల కోట్లను మంజురు చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని కొనియడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపికా, అధనపు కలెక్టర్ ఎస్ మోహాన్‌రావు, తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్‌పోతురాజు రజిని, మార్కెట్ చైర్ పర్సన్ స్రవంతి, తుంగతుర్తి, నాగారం, అర్వపల్లి నుతనకల్, మండలాలకు చెందిన ఎంపిపిలు, నాగమణి, కవిత, మన్యం రేణుకా, సిడిపిఓస్ శ్రీజా, అధికారులు జడ్పీటిసిలు, దావుల వీర ప్రసాద్, కందాల దామోదర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అంగన్‌వాడీ ఆయాలు, టీచర్లు తదితరులు పాల్గోన్నారు.







మహిళల్లో అనంత శక్తి దాగిఉందని 23వ వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యజానీ అన్నారు. బుధవారం ఆమె వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎమ్‌ల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాగంటి అయ్యన్న, పిడమర్తి శంకర్, రాజు, తదితరులు పాల్గోన్నారు.

రోమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ సుప్రజ అన్నారు. బుధవారం పట్టణంలోని అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు రోమ్ముక్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌చంద్ర, సిబ్బంది శ్రీనివాస్, లింగరాజు, రాజేష్, వేణు, కృష్ణవేణి, నజీమా, లక్ష్మీ, మౌనికా తదితరులు పాల్గోన్నారు.

## సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే

**నాగారం, మార్చి08(మనం న్యూస్)ః** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో మంగళవారం శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి-సునిత దంపతులు, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్-కమల దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి మేళతాళాలు, డప్పు, చప్పుల మద్య స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఆనంతరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునిత, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మాణిమాల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగాణంలో 1200మందికి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు ఛైర్మన్ కట్టా శేఖర్‌రెడ్డి-రేణుక దంపతులు, గుంటకండ్ల రమేష్‌రెడ్డి దంపతులు, మహేష్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, వేమన్‌రెడ్డి, ఎంపీపీ కూరం మణివెంకన్న, తిరుమలగిరి మార్కెట్ ఛైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్, వైస్ ఛైర్మన్ యానాల రాంరెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ గుండగాని అంబయ్య, మండల అధ్యక్షుడు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, దేవాలయ కమిటీ ఛైర్మన్ ఆవుల సతీష్‌యాదవ్, వైస్ ఛైర్మన్ మామిడి మల్లయ్య, సర్పంచ్ గట్టు నర్సింహారావు, ఉపసర్పంచ్ ఎర్ర నరేష్, ఎంపీటీసీ జంపాల శోబారాణిరాజు, జిల్లా నాయకులు తాటికొండ సీతయ్య, పొదిల రమేష్, ఎర్ర యాదగిరి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**బీబీనగర్, మార్చి 8 (మనం న్యూస్) :** మండలంలోని నెమురగొముల గ్రామ పరిధిలోని వీఎల్ఎన్ ఫంక్షన్ హాలులో బుధవారం(నేడు) మద్యాహ్నం 12 గంటలకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో వచ్చి చెక్కులను తీసుకోవాలని వారు కోరారు.

## జడ్పీఛైర్‌పర్సన్‌ను సన్మానించిన జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ

**జాజిరెడ్డిగూడెం, మార్చి08(మనం న్యూస్)ః** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా ప్రజాపరిషత్ ఛైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావును బుధవారం జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

**నాగారం, మార్చి08(మనం న్యూస్)ః** మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఎంపీపీ కూరం మణివెంకన్నను కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధి చెందాలని స్వయం శక్తితో ఎదగాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఇంఛార్జి ఎంపీడీవో దారా శ్రీనివాస్, ఏపీవో పి. రవి, సూపరిటెండెంట్ ముత్తయ్య, ఈసీ ముక్కంటి, జూనియర్ అసిస్టెంట్లు జానిమియా, వెంకన్న, కంప్యూటర్ ఆపరేటర్ చింతల సురేష్, టీఏలు సురేష్, రామ్‌నరేష్, శ్రీను, చందు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

**జాజిరెడ్డిగూడెం, మార్చి 08(మనం న్యూస్)ః** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కుంచమర్తి గ్రామ పంచాయతీలో జాజిరెడ్డి గూడెం మండల ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్య యాదవ్‌తో పాటు సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజును గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏనుగు రవీందర్‌రెడ్డి, వీబీకే సుజాత, కోఆప్షన్ గొల్ల స్వరూప, స్వరాజ్యం, మల్లమ్మ, వెంకటమ్మ, శైలజ, స్వప్న, ఎల్లమ్మ పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం నాడే జడ్పీటిసికి అవమానం

**పెన్ పహాడ్ మార్చి 08 మనం న్యూస్:** అంతర్జాతీయ మహిళాదినోత్సవం రోజునే పెన్‌పహాడ్ మహిళా జడ్పీటిసి మామిడి అనితకు అవమానం ఎదురైంది. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జడ్పీటిసి మాట్లాడుతూ.... స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి మహిళ దినోత్సవాన్ని డాక్టర్ ప్రవంతి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి, తాను సకాలానికి హజరుకాగా తనకు



ఉత్తమ జడ్పీటిసి అవార్డు వచ్చిందని, అవార్డును తీసుకోవడానికి సూర్యాపేటలో విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి హజరుకావాలని ఇక్కడ నిర్వహించే కార్యక్రమంలో పాల్గోని వెళతానని డాక్టర్‌కు తెలియజేయగా ఎంపిపి కార్యక్రమాన్ని కొంతసేపు ఆపాలని చెప్పారని, అప్పటివరకు ఆగాలని లేకుంటే వెళ్లండి అని తనను అవమానించారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమానికి విచ్చేసిన తహసిల్దార్, ఎంపిడిఓ ఎవరు పట్టించుకోలేదని ఆరోపించారు. అంతేకాకుండా గ్రామాలలో ఎక్కడ కార్యక్రమాలు జరిగిన అధికారులు ప్రోటోకాల్ పాటించడంలేదని, తాను పాల్గోనే కార్యక్రమంలో ఎంపిపి కావాలనే ఆలస్యం చేయడం జరుగుతుందని, తాను హజరుకాని చోట త్వరితగతిన కార్యక్రమాన్ని ముగించి, కావాలని తనను అవమానిస్తున్నారని ఆరోపించారు. ప్రోటో కాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరుతున్నట్లు తెలిపారు.

## మన ఊరు మన బడికి రూ. 5.96 కోట్ల పనులు ప్రారంభం

**నడిగుడెం మార్చి 08 మనం న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని నడిగుడెం, మునగాల, మోతె మండలాలలో ఎంపికైన మన ఊరు మన బడి పథకం కింద రూ. 5.96 కోట్లు మంజురు అయినట్లు పంచాయితీరాజ్ డీఈ పాండు



నాయక్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని బలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను తనిఖీ చేసి మాట్లాడుతూ..... మండల పరిధిలోని బృందవన పురం, నడిగుడెం, సిరిపురం, పాఠశాలలకు 3 యూనిట్లు, వల్లభపురం 03, తెల్లపల్లిలో 2, నామవరం, రామపురం ప్రాథమిక పాఠశాలలో ఈ పథకం ద్వారా మంజురైన నిధులతో టాయిలెట్‌ల నిర్మాణాలు జరుగుతాయని అనారు. మునగాల రూ. 2.24 లక్షలతో 14 పాఠశాలలో టాయిలెట్‌లు నిర్మణాలు పూర్తి కావోస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గోనారు.

## ఎస్స్టార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కోదాడ, మార్చి 8 (మనం న్యూస్) :** ఎస్స్టార్ ప్రైమ్ స్కూల్లోఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థుల తల్లులకు క్రీడలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ సమత విచ్చేసి, మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మునీర్ మాట్లాడుతూ మహిళలు



పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఇప్పుడు అన్ని రంగాలలో మహిళలు ముందడుగులో ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వరూప, సైదాబీ, ఉమా, కుమారి, దివ్యభారతి, షహనాజ్, గౌస్య, కల్పన, సజన, స్వప్న, శైలజ, మరియు విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు భద్రత కల్పిస్తున్న కెసిఆర్

**గుండాల, మార్చి 8 (మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు సంపూర్ణ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నారని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతీయ మహిళా దినోత్సవం లో పాల్గొని ఆరోగ్య



మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు అనేక పథకాలు ప్రవేశపెట్టారని అమ్మాయి కాన్పుకు 102 వాహనం ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 12 వేల రూపాయలు కేసీఆర్ కిట్టు పాఠశాలలో చదువుకుంటూ 12 సంవత్సరాలు నిండిన అమ్మాయిలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి హేయ్ జెనిక్ కిట్టు అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ సర్పంచ్ చింతం వరలక్ష్మి ఎంపీటీసీ కుంచాల సుశీల జిల్లా అడిషనల్ యశోద వైద్యాధికారి హైమావతి ఎమ్మార్వో జ్యోతి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

### – మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల, మార్చి 8 (మనం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్నిహితుల ద్వారా మహిళలకు చీరల పంపిణీ చేయించారు. ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్నీ గ్రామాలలో మరియు మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లుకు, ఆశ వర్కర్లకు, ఆయమలకు, గ్రామ పంచాయతీ సిబ్బందిలకు, ప్రైవేటు పాఠశాలల టీచర్లకు, మున్సిపల్ కార్మికులకు, మహిళా సంఘం నాయకురాలకు సుమారుగా 5 వేల పైచిలుగా చీరలు స్థానిక నేతలచే పంపిణీ చేశారు. మహిళలు అన్నిరంగాల్లో పురోగమించినప్పుడే దేశాభివృద్ధి సంపూర్ణం అవుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు మాట్లాడుతూవిభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వ విజయాలు నారీశక్తిని చాటుతున్నారని కొనియాడారు. మహిళాశక్తిని చాటే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. మహిళా సాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు, వారి గౌరవాన్ని పెంచుతూ, స్త్రీ జనోద్ధరణే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతి, సాధికారతే లక్ష్యంగా వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని అన్నారు. ఆడపిల్లలు తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుంచి జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివాహం, వికాసం, సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని వెల్లడించారు. మహిళల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థ కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న, చిట్యాల మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి క్రిష్ణ , బట్టు ఐలేష్, కోనసం అశోక్ ,అద్దెల లింగారెడ్డి, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల మహా పాదయాత్ర ప్రారంభం

### – పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**మునుగోడు, మార్చి 8 (మనం న్యూస్) :** మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వీఆర్ఏ ల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో తమ సమస్యల పరిష్కారం కొరకు మునుగోడు నుండి యాదాద్రి వరకు చేపట్టిన మహా పాదయాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించిన పే స్కేల్ జీవోను వెంటనే అమలు చేయాలన్నారు. అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వడంతో పాటు, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమ్మె కాలంలో మరణించిన వీఆర్ఏల కుటుంబాలకు 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించడంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 11న యాదాద్రిలో భారీ



బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబాల శ్రీధర్ గౌడ్, కన్వీనర్లు ముదాం చిరంజీవి ముదిరాజ్, కావలి సత్యనారాయణ, నార్ల శ్రీనివాస్, యాట సునీత ముదిరాజ్ కో కన్వీనర్లు చల్ల లింగయ్య, లక్ష్మణ, నరసింహారావు, టి లక్ష్మీనారాయణ, వి మాధవి గౌడ్, టి సరోజ, కే జ్యోతి వివిధ మండలాల వీఆర్ఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం..

**బీబీనగర్, మార్చి 8 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మునిగళ్ళ మునిగళ్ళ పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో జడ్పీటీసీ గోలి ప్రణీతపింగల్ రెడ్డి తన వంతు సహాయంగా అందజేసిన రూ.5 వేలు నగదును మంగళవారం బీఆర్ఎస్ మండల నాయకుడు పిట్టల శ్రీనివాస్ చేతుల మీదుగా మృతురాలి కుమారుడు మల్లేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకూర గోపాల్, కట్ట ప్రభాకర్, పొట్ట వెంకటేష్, అంగాడి లక్ష్మణ్ పాల్గొన్నారు



## శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి

### – డీసీపీ రాజేష్ చంద్ర

**మోత్కూరు, మార్చి 8 (మనం న్యూస్) :** మోత్కూరు పోలీస్ స్టేషన్ ను బుధవారం యాదాద్రి డీసీపీ ఎం.రాజేష్ చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. కానిస్టేబుళ్ల ఫిట్నెస్, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, సిబ్బంది కిట్ల వాడకం తదితర అంశాలను పరిశీలించారు. పెండింగ్ కేసులు, రికార్డులు తనిఖీ చేశారు. గ్రామాల్లో పెట్రోలింగ్ ఏ విధంగా నిర్వహిస్తున్నారని, దొంగతనాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని, సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలతో పాటు నేరస్తులు, రౌడీ షీటర్ల సమాచారం పై ఆరా తీశారు. సిబ్బంది పనితీరు, క్రైం రివ్యూ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇయర్ ఇన్స్పెక్షన్ లో భాగంగా మోత్కూరు స్టేషన్ ను తనిఖీ చేసినట్టు తెలిపారు. వాహనాలకు నంబర్ ప్లేట్లు తప్పని సరిగా ఉండాలని, లేనిపక్షంలో వాహనాలను సీజ్ చేస్తామన్నారు. రామన్నపేట పోలీస్ సర్కిల్ దూరమవుతుందని, మోత్కూరు,



అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలతో మోత్కూరును పోలీస్ సర్కిల్ ఏర్పాటు చేసే అవకాశం ఉందా అని అడగ్గా అది ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని తెలిపారు. సిబ్బంది క్వార్టర్స్ శిథిలావస్థకు చేరిన విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రామన్నపేట సీఐ మోతీరాం, ఎస్ఐ వి. జానకిరాంరెడ్డి ఆయన వెంట ఉన్నారు.

# మహిళా ఆరోగ్యం ఇంటింటా సౌభాగ్యం

## – నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్

**నల్లగొండ, మార్చి 8 (మనం ప్రతినిధి)** : నిడమనూరు మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో విప్లవాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన 'మహిళ ఆరోగ్యం.. ఇంటికి సౌభాగ్యం' అని నమ్మిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్రావు మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేసిన ఆరోగ్య మహిళ' పథకాన్ని ప్రారంభోత్సవం చేసిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ గారు మాట్లాడుతూమొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ కార్యక్రమం అమలుదశలవారీగా 1200 కేంద్రాలకు విస్తరించనున్నారు. ఇందులో పీహెచ్సీలు, యూపీహెచ్సీలు, బస్తీ దవాఖానలు ఉంటాయి. ఇక్కడ ప్రతి మంగళవారం ప్రత్యేకంగా 'ఉమెన్ క్లినిక్'లు నిర్వహిస్తారు. ఆడవారు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందిస్తారు.



**57 రకాల పరీక్షలు**

ఉమెన్ క్లినిక్కు వచ్చే మహిళలకు అక్కడికక్కడే బీపీ, షుగర్, అనీమియా పరీక్షలు నిర్వహిస్తారు. బీపీ, షుగర్ పరీక్ష యంత్రాలు ఇప్పటికే అందుబాటులో ఉండగా, అనీమియా కో సం హిమోగ్లోబిన్ మీటర్లను సరఫరా చేశారు. వీటితోపాటు టీ డయాగ్నోస్టిక్స్ ద్వారా 57 రకాల వైద్య పరీక్షలు చేస్తారు. రిపోర్టులను 24 గంటలలోపే అందిస్తారు. సమస్యలను గుర్తిస్తే, అక్కడికక్కడే తగిన మందులు ఇస్తారు. అవసరమైతే పై దవాఖానలకు రెఫర్ చేస్తారు. అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎర్రబెల్లి ఏఎన్ఎం మంజుల, నేతాపురం ఏఎన్ఎం సరితలను శాలువాతో సన్మానించి ఛారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ రవి, డాక్టర్ మాధవ్ కుమార్, పి హెచ్ ఎన్ శశిరేఖ, సూపర్వైజర్ కీరి భాయ్ జడ్పి వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ బొల్లం జయమ్మ, నిడమానూర్ మార్కెట్ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఎంపీపీ సలహాదారుడు బొల్లం రవి పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## – 4 నెలలైనా అతీగతీ లేదు : మునుగోడు నుండి యాదాద్రి వరకు మహా పాదయాత్ర
## – 12న యాదాద్రిలో బహిరంగ సభ

**మునుగోడు, మార్చి 8 (మనం న్యూస్)** : సమ్మె సమయంలో మా వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను ఈ రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని తెలంగాణ వీఆర్ఏ హక్కుల సాధన సమితి ఛైర్మన్ ఆర్ విజయ్ ప్రభుత్వంపై మండిపడ్డారు తెలంగాణ వీఆర్ఏ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మునుగోడు నుండి యాదాద్రి వరకు నిర్వహించ తలపెట్టిన మహాపాదయాత్ర ను మునుగోడు ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు 2017 ఫిబ్రవరి 24న మరియు 2020 సెప్టెంబర్ 9న నూతన రెవెన్యూ చట్టాన్ని తెస్తున్న సందర్భంలో వీఆర్వో వ్యవస్థను రద్దుచేసి వీఆర్ఏలను రెవెన్యూ శాఖలోనే కొనసాగిస్తాం వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేస్తాం అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇస్తాం 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని అట్టి హామీల అమలు కోసం అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలు అనేక దఫాలుగా ప్రభుత్వ పెద్దల దగ్గరికి పై అధికారుల దగ్గరికి వెళ్ళి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు తప్పని పరిస్థితులలో గత జులై 25 నుండి నిరవదిక సమ్మె చేపట్టామని తెలిపారు. సమ్మెలో భాగంగా సుమారు 60 నుంచి 70 మంది వీఆర్ఏలను కోల్పోయామని మూడు నెలల జీతం కూడా కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు సమ్మె సమయంలో మునుగోడు ఎన్నికల పేరు చెప్పి ఎన్నికలు అవ్వగానే వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని సమ్మెను విరామింపజేసి నేటికీ నాలుగు నెలలు గడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు ఈ రాష్ట్ర




ప్రభుత్వం మమ్మల్ని మునుగోడులో గాలికి వదిలేసిన కారణంగానే అదే మునుగోడు నుండి మరో ఉద్యమానికి సిద్ధమవ్వాలనే ఉద్యేశంతో మునుగోడు నుండి యదాద్రి వరకు మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు పాదయాత్ర అనంతరం ఈనెల 12న యాదాద్రి లక్ష్మినరసింహాస్వామి సన్నిధిలో వీఆర్ఏ ల బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నేడు జరిగే క్యాబినెట్లో వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల రాబోయే రోజుల్లో వీఆర్ఏల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తామని తెలిపారు పాదయాత్రలో సుమారు 200 మంది పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ వీఆర్ఏ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి అంబాల శ్రీధర్ గౌడ్ కో ఛైర్మెన్ లు చల్లా లింగరాజు,లక్ష్మల్ల నరసింహ రావు, లక్ష్మీనారాయణ కన్వీనర్లు కె సత్యనారాయణ నార్ల శ్రీనివాస్ ముదిరాజ్ మదాం చిరంజీవి కొకన్వీనర్లు ఆరుట్ల బాలయ్య సరోజ మాదవి గౌడ్ రాజలింగం జ్యోతి అడ్ల మల్లయ్య నూనె స్వామి వివిధ జిల్లాల వీఆర్ఏలు శివకుమార్ శ్రీశైలం మాణిక్ రెడ్డి రాంబాబు కిలారి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా శైలజ

**త్రిపురారం, మార్చి 8 (మనం న్యూస్)** : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనాడు దామరాచర్ల ప్రాజెక్ట్ లో త్రిపురారం మండల కేంద్రం లోని త్రిపురారం కాలనీ అంగన్వాడీ కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్ కె.శైలజ ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా ఎంపిక అయి ఈ రోజు మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా అధికారిని అయినా డీడబ్ల్యుఓ సుభద్ర మేడం గారి చేతుల మీదుగా సన్మానం మరియు ప్రశాంస పత్రం మరియు సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో సీడీపీఓ చంద్రకళ మేడం గారు మరియు సూపర్ వైజర్ లు అంగన్వాడీ టీచర్ లుపాల్గొనడం జరిగింది.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## – మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
## మున్సిపల్ ఛైర్పర్సన్ ఎరుకల సుధా

**యాదగిరిగుట్ట, మార్చి 8 (మనం న్యూస్)** : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పారిశుద్ధ మహిళా కార్మికులను, మహిళలను శాలువాతో సత్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలు తన కుటుంబాన్ని సమర్థవంతంగా ఎలాగైతే తీర్చిదిద్దుతారో అలాగే తమ తమ పనులలో నైపుణ్యంతో ముందుకు సాగాలని అన్నారు. మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే ఆ గ్రామం ఆ జిల్లా ఆ రాష్ట్రం ఆ దేశం బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజేష్, గౌడ్, గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ బబ్బూరి మౌనిక శ్రీధర్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్ కో ఆప్షన్ సభ్యులు గొర్ల పద్మ పేరబోయిన పెంటయ్య ఎండి రిజ్వానా, కె నరేష్ రెడ్డి మేనేజర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిశుడికి వైభవంగా నిత్య పూజలు

## – స్వామివారి నిత్య రాబడి రూ. 19,95,069

**యాదగిరిగుట్ట, మార్చి 8 (మనం న్యూస్)**: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామికి బుధవారం నిత్య విధి కైకర్యాలు వైభవంగా నిర్వహించారు. వేకువ జామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పిన అర్చకులు గర్భాలయంలో కొలువుదీరిన స్వయంభులను సువర్ణ ప్రతిష్ట అలంకారమూర్తులను పంచామృతాలతో అభిషేకించి తులసీదళాలతో అర్పించారు. ప్రధాన ఆలయ మొదటి ప్రాకారమంటపంలో తిరుకల్యాణోత్సవం నిర్వహించారు. ప్రధానాలయ ముఖమండపంలో సువర్ణ పుష్పార్చనలు అష్టోత్తరాలు సాయంత్రం అలంకార జోడు సేవలు సహస్రనామార్చనలు పూజలు కొనసాగాయి. కొండపైన కొలువుదీరిన శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివుడికి రుద్రాభిషేకము ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనుబంధ ఆలయం పాత గుట్ట ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాత గుట్ట లో కొలువుదీరిన స్వయంభు మూర్తులకు నిజాభిషేకం నిత్యార్చనలు నిత్య తిరుకల్యాణోత్సవాలు ఆగమశాస్త్ర రీతిలో కొనసాగాయి. నిత్య ఆదాయం 19,95,069........ యాదగిరిగుట్ట దేవస్థానం కు వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 19,95,069 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు..



# నూతనంగా నిర్మించిన రామాలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపనోత్సవాలు

**మోత్కూరు, మార్చి 8 (మనం న్యూస్)** : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడిబజారు శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో దోర్నాల సత్తయ్య దంపతులు ఇచ్చిన స్థలంలో దాతల విరాళాలతో నూతనంగా నిర్మించిన రామాలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపనోత్సవాలు బుధవారం వేదపండితుల పూజలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని రంగురంగుల పువ్వులతో ఆకర్షణీయంగా అలంకరించి చలువ పందిళ్లు వేశారు. హోమాలు, పూజలు చేసేందుకు యాగశాలలు, మంటపాలు నిర్మించారు. బుధవారం ఉదయం పురోహితుడుపారునంది సూరిబాబుశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశస్థాపన, స్థలశుద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రతిష్టాపనోత్సవాలను ప్రారంభించారు. శ్రీసీతారామచంద్రస్వామి, లక్ష్మణ, ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను, ధ్వజ స్తంభాన్ని ఒక ట్రాక్టర్ లో పెట్టి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం వరకు డప్పువాయిద్యాలు, మహిళల కోలాట భజనలతో పట్టణ పుర వీధుల గుండా ఊరేగింపునిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో బిందెలతో నీళ్లు తెచ్చి విగ్రహాలకు, ధ్వజ స్తంభానికి జలాభిషేకం చేశారు. ఉత్సవ విగ్రహాలను, ధ్వజ స్తంభాన్ని భక్తులు రామాలయం ఆవరణలో పెట్టి గణపతి హోమం, అగ్ని ప్రతిష్ట జలాదివాసం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం విగ్రహాలు, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన నిర్వహించనున్నారు. మొగుళ్లపల్లి సోమయ్య భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, నిర్వాహకులు పల్లెర్ల వెంకన్నగుప్త, దంతూరి కృష్ణ, గడ్డం నర్సింహ, బద్దం రామనర్సింహారెడ్డి, బొల్లెపల్లి శ్రవణ్, మొగుళపల్లి సోమయ్య, పోచం కన్నయ్య, బిళ్లపాటి గోవర్ధన్ రెడ్డి, బండారు ప్రశాంత్ రెడ్డి, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, సకినాల వివేక్, దంతూరి భాను, గంగుల రాములు, బుస్సా శ్రీనివాస్, ఏలె ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి గుడికి విరాళాల జల్లులు

**మాడుగులపల్లి, మార్చి 8 (మనం న్యూస్) :** మాడుగులపల్లి మండలం దాచారం గ్రామం లో ఆంజనేయ స్వామి గుడికి వివిధ నాయకులు విరాళాలు అందజేయడం జరిగింది. పిల్లి రామరాజు యాదవ్ 1,00,000 రూపాయలు, సైదులు గౌడ్ 1,50,000, మధగోని శ్రీనివాస్ గౌడ్ 40 వేలు , గడ్డం వెంకట్ రెడ్డి 10,000 వేల రూపాయలు, అందజేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## మహిళా కానిస్టేబుల్, హోంగార్డులకు సన్మానం

**త్రిపురారం, మార్చి 8 (మనం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా త్రిపురారం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ సైదమ్మ ,హోంగార్డు కవితలకు నిడమనూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి ఎస్ఐ జి. శోభన్ బాబు, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి వెంకటేశ్వర్లు సరితా ,నాగమణి సత్యనారాయణ లు ఘనంగా సన్మానించారు.



## విద్యార్థుల సంక్షేమానికి కృషి: ఎంపీపీ భవానీ పవన్ కుమార్

### ......చింతపల్లి కస్తూర్బ పాఠశాల్లో ఆట వస్తువులు పంపిణీ

**చింతపల్లి మార్చి 8(మనం న్యూస్):** విద్యార్థుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్ అన్నారు. అందర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బ పాఠశాల్లోని విద్యార్థులకు ఆట వస్తువులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....గ్రామీణ ప్రాంతా విద్యార్థులందరూ ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పీఏసీఎస్ ఛైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీటీసీ చెట్టిపల్లి వాసవి రాములు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి, శాసనమండలి ఛైర్మన్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

**చింతపల్లి మార్చి 8(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర(మాల్) శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 9 నుంచి 14 వరకు నిర్వహిస్తున్న తరుణంలో విద్యుత్తు శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికీ బుధవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ మల్లోజు జగన్ చారి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్, ధర్మకర్తలు మాస మంజుల, అండేకార్ హరిప్రసాద్, గడ్డం శేఖర్ గౌడ్, రత్నాల వేణు తదితరులు పాల్గొన్నారు.





## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత: జడ్పీటీసీ సభ్యురాలు ప్రవీణ వెంకట్ రెడ్డి

**చింతపల్లి మార్చి 8(మనం న్యూస్):** సమాజంలోని మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషిచేయాలని నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణవెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ హస్తీనాపురంలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు బుధవారం నీరుపోశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ ప్రభుత్వం హరితహారంలో ప్రజలందరూ సమిష్టిగా పాల్గొని నాటిన మొక్కలను సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

# కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**చింతపల్లి మార్చి 8(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని తీదేడు(వెంకటంపేట) గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు బుధవారం అత్యంత వైభవంగాచేశారు. ఈ మేరకు ఆలయంలో స్వస్తీపుణ్యావాచనం, అఖండదీపారధన, మహామంత్ర పుష్పం, మంగళహారతీ తదితర కార్యక్రమాలు కన్నుల పండువగా జరిపారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నదాన కార్యక్రమంచేపట్టారు. ఈ కార్యక్రమంలో తీదేడు(వెంకటంపేట) గ్రామ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ధరణీపతి రమణారావు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, కొరివి యాదగిరి, ముర్రు శ్రీదేవీ ప్రభాకర్‌రావు,పాండురంగారావు, కొరివి రజిత రాధకృష్ణ, ప్రసాద్, రాకేష్, మమత, గునమోని వెంకటేష్, అర్చకుతు సురభి కృష్ణమూర్తి,ప్రజలు పాల్గొన్నారు.



## మహిళల సంక్షేమానికి పెద్దపీట: సర్పంచ్ శ్రీదేవీ శ్రీనివాస్

### ...గొడుకొండ్ల(వీ.టీ.నగర్ మాల్)లో ఘనంగా మహిళా దినోత్సవ సంబురాలు

**చింతపల్లి మార్చి 8(మనం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండలంగొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్) బీ.జే గార్డెన్స్‌లో బుధవారం గ్రామ సర్పంచ్ కొండూరి శ్రీదేవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మహిళలు గార్డెన్స్‌లో కూర్చి, తాంబోలా, అంత్యక్షరి, ఆట–పాటలతో మహిళలు సంబురాలు జరుపుకోని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖాధ్యక్షుడు ఆకుతోట నరసింహా, మైనార్టీ సెల్ నాయకులు ఎండి.అజీమ్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్యవైశ్య మహిళమణులు పాల్గొన్నారు.



## రాకుంటే మీకే.... వస్తే మాకే.....?

(మొదటి పేజీ తరువాయి)

వస్తే మాసే అంటు లిఖిత పూర్వకంగా హామీ పత్రాలను ఇస్తు నిరుపేద ధరఖాస్తు దారులనుండి అడ్వాన్స్‌గా వసుళ్లకు పాల్పడుతున్నట్లు జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. చేసేది ఏమి లేక అమయాక ప్రజలు అడిగినంత సొమ్మును అప్పు చేసి మరి దళారి అవతారమెత్తిన ప్రజా ప్రతినిధులకు ముట్ట చెబుతున్నట్లు తెలుస్తుంది..... ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇండ్ల కేటాయింపు విషయంలో మధ్యవర్తుల మాటలు నమ్మకూడదని పట్టణ, గ్రామ, మండలాలో ప్రజలకు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు... అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉంది. లేకుంటే దళారుల మాయ మాటలతో నిజమైన అర్హులు నష్టపోయే అవకాశం లేకపోలేదు..... అదేవిధంగా మరింత అప్పుల పాలై కుటుంబాలతో బజారునపడే పరిస్థితి లేకపోలేదు..... ఇదిలా ఉంటే గతంలో పంపిణి చేసిన ఇండ్లలో అత్యధిక శాతం సొంత నివాసాలు ఉన్నవారికే రెండు పడకల గదుల కేటాయింపు జరిగిందనే ఆరోపణలు ప్రజల నుండే వినిపించిన విషయం తెలిసిందే....కానీ దీనిపై అప్పటి ఉన్నత అధికారి ప్రత్యేక విచారణ కొరకు జిల్లా స్థాయి అధికారులను నియమించి అట్టి ఆరోపణలపై విచారణ చేయించిన విషయం తెలిసిందే......అయితే అన్ని మౌళిక వసతులతో పూర్తిస్థాయిలో నిర్మాణమైన ఇండ్లు... జిల్లాలోని దొండపాడు, కుతుబ్షాపురం, బురుగు గడ్డ, యాటవాకిల్ల, వేముల తండా, కందిబండ, బేతవోలు, ఏపూర్, మోదీన్‌పూరం, కేసారం, చీదేళ్ల, మద్దిరాల, జి కొత్తపెల్లి, వర్ధమానుకోట, చిల్పకుంట్ల, కల కోవ, ఆకుపాముల, ఎర్రరాం, మోతె, విభ్లపురం, జమునానగర్, కృష్ణ సముద్రం, రాయపాడు గ్రామాలలో 20వేల ఇండ్లను ప్రభుత్వం పంపిణి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది....డబుల్ బెడ్‌రూమ్‌ల పంపిణి విషయంలో జిల్లా మంత్రి ప్రత్యేక దృష్టిని కేంద్రికరించి ఎక్కడ అవినీతి అక్రమాలకు చోటు లేకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవం అవశ్యం.....

## మహిళా దినోత్సవ..

(మొదటి పేజీ తరువాయి)

మళ్ళీ పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల కోసం ప్రభుత్వం అనేక పథకాలను చేపట్టిందన్నారు. మహిళల కోసం 50 శాతం రిజర్వేషన్లను తీసుకువచ్చి స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు , ఎంపీపీలు జెడ్పిటిసిలు ఎలా ప్రజా ప్రతినిధులుగా రానిస్తున్నరాని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తుందన్నారు. రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో మహిళల కోసం వారి అభివృద్ధి కోసం గురుకుల బాలికల పాఠశాలను ఏర్పాటు చేసిన ఏకైక ప్రభుత్వం మనది అని అన్నారు. మహిళల భద్రత కోసం షీ టీం ఏర్పాటు చేసిందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, వితంతు పింఛన్లు, ఒంటరి మహిళలకు పింఛన్లు, బతుకమ్మ చీరలు, అమ్మఒడి, కేసీఆర్ కిట్టు తదితర పథకాలను కేవలం మహిళలను దృష్టిలో ఉంచుకొని అమలు చేసిందన్నారు. ఈ వేడుకల్లో మహిళా సంఘాలకు ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీలేని రుణాల ప్రోసిడింగ్స్ లను సంగం సభ్యులకు పంపిణీ చేశారు. నిరుపేదలు 58 జీవోలో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు ఇంటి స్థలాల మంజూరు పత్రాలను అందజేశారు. తదనంతరం నియోజకవర్గ స్థాయి మహిళా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి, మర్రిగూడెం ఎంపీపీ శ్వేత రెడ్డి, చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ, ఎంపీడీవోలు ఏ జానయ్య, యాకూబ్ నాయక్, రాములు, తహసిల్దార్ మాలి కృష్ణారెడ్డి, ఎంపీఓ సుమలత, డిపిఎం అరుణ్, ఏపిఎం శ్రీదేవి, ఆర్ఐ దుర్గా మహేశ్వరి, సర్పంచులు మిర్యాల వెంకన్న, కంచి జ్యోతి, మన్నెమ్మ, జాజుల పారిజాత,వంగూరి పద్మ, ఎంపీటీసీలు వంటపాక వెంకటమ్మ, ఈద నిర్మల, వివిధ మండలాల జడ్పీటీసీలు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు హాజరయ్యారు.

## ఆరోగ్యం పట్ల మహిళలు

(మొదటి పేజీ తరువాయి)

సుదర్శన్, ఎంపీటీసీలు గోరుకంటి బాలచందర్, మూడావత్ వాణివీరునాయక్, గుంటిమీది అండాలు అశోక్, సర్పంచులు మన్నె రాజెందర్, సప్పిడి భారతమ్మ సంజీవరెడ్డి, నాయకులు కొంతం లింగయ్య గౌడ్, నారగోని మహేష్ గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, చీర ఐలయ్య, బొడ్డు అంజయ్య గౌడ్, దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంజాల రమేష్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, బింగి శ్రీనివాస్, జక్కి నగేష్, శెట్టి నరేష్, మోయిన్, ఎలుగుల నరెందర్, జమ్మిగారి జనార్దన్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా పక్షపాతి...

(మొదటి పేజీ తరువాయి)

చేశారని అన్నారు . సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేయాలని చూస్తుంటే ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక ఆయనకు వ్యతిరేకంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.